క్లుప్తంగా

పేదలకు ఆపన్నహస్తం సీఎంఆర్‌ఎఫ్



చెక్కు అందిస్తున్న సునీతారెడ్డి

నర్సాపూర్: పేదలకు ఆపన్నహస్తంగా సీఎంఆ ర్‌ఎఫ్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సేవలం దిస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. ఆమె సోమవారం నర్సాపూర్, కౌడిపల్లి మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చికిత్స చేయించుకున్న అనం తరం ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసిన వారందరికీ సీఎంఆర్‌ఎఫ్ నుంచి సహాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆమె వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, పలువురు బీఆర్‌ఎస్ నాయ కులు శ్రీనివాస్‌గౌడ్, సత్యంగౌడ్, శేఖర్, షేక్ హుస్సేన్, లాయక్, మనోహర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహ్మద్, మహేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, వీరేశం, తొంట వెంకటేశ్, జ్ఞానేశ్వర్, సుదాకర్ రెడ్డి, మాణయ్య తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లికి డిగ్రీ కళాశాల మంజూరు కావడంతో విద్యార్థులు డిగ్రీ చది వేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. దామోదర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ఇంగ్లీష్ మీడియంలో బీఏ, బీఎం, బీఎస్సీ, బీజెడ్సీ ఒక్కో గ్రూప్‌లో 60 సీట్లు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఇంటర్ పాస్ అయిన విద్యార్థులు కౌడిపల్లి డిగ్రీ కళాశాలలో చేరేం దుకు దోస్త్ ఆన్‌లైన్‌తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో సోమవారం మమత ఆస్పత్రి బాచుపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభిం చిందని డాక్టర్ శ్రీకాంత్ అన్నాడు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ శిబిరా నికి 110 మందికి వైద్య పరీక్షలు నిర్వహిం చామని, ఉచితంగా మందులు పంపిణీ చేశామ న్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు విఠల్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



ఎస్‌ఐ రాజయ్య

రేగోడ్(మెదక్): శాం తిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని స్థానిక ఎస్‌ఐ రాజయ్య హెచ్చరించారు. సిద్దిపేట నుంచి రేగోడ్ ఎస్‌ఐగా సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడారు. చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. చట్టం అందరికీ సమానమేనని ఆయన పేర్కొన్నారు.

వర్షంలోనూ చెత్త సేకరణ



చెత్త సేకరిస్తున్న కార్మికులు

కౌడిపల్లి(నర్సాపూర్): ఓవైపు వర్షం కురుస్తు న్నా.. గ్రామ పంచాయతీ కార్మికులు చెత్త సేకర ణలో నిమగ్నమయ్యారు. సోమవారం మం డల కేంద్రం కౌడిపల్లిలో వర్షం కురుస్తున్నప్ప టికీ కార్మికులు ఇంటింటికి, దుకాణాల వద్ద రోడ్లపై చెత్తను తొలగించి పారిశుద్ధ్య పనులు చేశారు.

నేడు పీస్ కమిటీ సమావేశం

మెదక్ మున్సిపాలిటీ: నేడు పట్టణ పోలీస్ స్టేష న్‌లో పీస్ కమిటీ సమావేశం ఉంటుందని పోలీసులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంట లకు జరిగే ఈ సమావేశానికి పట్టణ పుర ప్రముఖులు, మత పెద్దలు, మండపాలు నిర్వ హించే వారు హాజరు కావాలని తెలిపారు. ఈ సందర్భంగా వారికి వినాయక చవితి సంద ర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగా హన కల్పిస్తామన్నారు.

అలుగు పారుతున్న చెరువులు



అలుగు పారుతున్న చేగుంట చెరువు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలో సోమవారం భారీ వర్షం కురిసింది. మండల గణాంకాధికారి మాట్లాడుతూ.. మండలంలో భారీగా 6.6 సెంటీమీ టర్ల వర్షపాతం నమోదైందన్నారు. రెండు రోజు లుగా కురుస్తున్న భారీ వర్షాలకు చిలప్‌చెడ్ మండల గ్రామాల్లో చెరువులు నిండడంతో పాటు, పలు గ్రామాల్లో అలుగులు పారుతున్నాయి.

కౌడిపల్లి(నర్సాపూర్): రెండు రోజులుగా కురు స్తున్న వర్షంతో సదాశివపల్లి(వెల్మకన్న) కనికల చెరువు అలుగు పారుతుంది. ఆదివారం 9.2సెంటీ మీటర్ల వర్షం కురవగా సోమవారం మండలంలోని 2.5 సెంటీమీటర్ల వర్షం కురిసినట్లు ఇన్‌చార్జ్ ఏఎస్‌ఓ నర్సింలు తెలిపారు. వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంట చెరువు మత్తడిపై నుంచి నీళ్లు పారుతున్నాయి. చెరు వునీరు మత్తడి పారుతుండటంతో గ్రామస్తులు చెరువు వద్దకు వెళ్లి మత్తడిని సందర్శించి ఫొటోలు తీసుకుంటున్నారు.

మండలంలో 67.4 ఎం.ఎంల వర్షపాతం నమోదు

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో భారీ వర్ష పాతం నమోదైంది. నెల రోజులుగా వర్షాలు సక్ర మంగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెం దారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రైతులు సం తోషం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మధ్యా హ్నం వరకు మండలంలో 67.4 ఎం.ఎంల వర్షపా తం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

ఎక్కడ చూసినా నీరే

కొల్చారం(నర్సాపూర్): మండల వ్యాప్తంగా సోమవారం ఉదయం 6 నుంచి 11 వరకు ఎడతెరిపి లేకుండా కూర్సున్న భారీ వర్షంతో ఎక్కడ చూసిన నీరే కనిపించింది. వర్షంతో జనజీ వనం పూర్తిగా స్తంభించిపోయింది. పలు చెరువులు ఇప్పటికే పూర్తిగా నీటితో నిండి ఉండడంతో మరోసారి అలుగు పారాయి. ఉదయం పూట పాఠశాలలకు వచ్చే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

నర్సాపూర్‌లో...

నర్సాపూర్ రూరల్: నర్సాపూర్ మండల వ్యాప్తంగా ఉదయం 6 నుంచి 9 వరకు వర్షం దంచి కొట్టింది. మెట్ట ప్రాంతాల్లో సాగు చేసిన వరి, మొక్కజొన్న పంటలకు ఊపిరి పోసుకున్నాయి. మండల వ్యాప్తంగా 40 మిల్లీమీటర్ల వర్షం నమోదైనట్లు అధి కారులు తెలిపారు.



కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో జలమయమైన ప్రధాన రహదారి



కౌడిపల్లి: అలుగు పారుతున్న సదాశివపల్లి కనికల చెరువు



చిలప్‌చెడ్(నర్సాపూర్): గౌతాపూర్, గన్యాతాండాల మధ్య ఉన్న ప్రధాన రహదారిపై వర్షపు నీరు



రంగంపేట ఉన్నత పాఠశాల ఆవరణలో నిలిచిన నీరు



కొల్చారం(నర్సాపూర్): దామరచెరువు అలుగు పారడంతో కొట్టుకుపోయిన దారి

నిర్మాణానికి అడ్డుగా విద్యుత్ స్తంభం



అల్లాదుర్గంలోని పాఠశాలలో అడ్డుగా ఉన్న స్తంభం

అల్లాదుర్గం(మెదక్): మండల కేంద్రం అల్లాదుర్గం ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ ఆదేశాల మేరకు మన ఊరు – మన బడి పనులు చురుకుగా చేపడు తున్నారు. ప్రహరీ నిర్మించండంతో విద్యుత్ స్తంభం లో పాఠశాల ఆవరణలోకి వచ్చింది. విద్యార్థుల కోసం కాంట్రాక్టర్ మూత్రశాలలు నిర్మిస్తుంటే విద్యుత్ స్తంభం మధ్యలోకి రావడంతో పనులు నిలిచిపోయాయి. స్తంభం తొలగించాలని పాఠశాల హెచ్‌ఎం, కాంట్రాక్టర్ అల్లాదుర్గం విద్యుత్ ఏఈకి చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. దరఖాస్తు చేసుకొని, డీడీ కడితే స్తంభం తొలగిస్తామని చెబు తున్నారని వారు తెలిపారు. పాఠశాల ఆవరణలోం చి స్తంభం మరోచోట ఏర్పాటు చేస్తే పనులు చేసు కుంటామని చెప్పిన తమకేమి సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ పనులు తొందరగా చేయమన్నారంటే డీఈని అడ గమని ఏఈ చెబుతున్నట్లు వారన్నారు. డీఈకి ఫోన్ చేస్తే ఎత్తడం లేదన్నారు. కలెక్టర్ స్పందించి.. స్తం భం తొలగించేలా విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వారు కోరుతున్నారు.

అర్హులకు 'గృహలక్ష్మి' మంజూరు

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



పూజలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట(మెదక్): కాస్లాపూర్‌లో అర్హులైన వారికి గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు మంజూరు చేస్తామని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. జప్తిశివునూర్ పంచాయతీ పరిధిలోని కాస్లాపూర్‌లో సోమవారం సాయంత్రం ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ... గ్రామంలో యాదవ సంఘం భవన నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేస్తు న్నట్లు ప్రకటించారు. గ్రామంలో పింఛన్లు రాని అర్హులెవరైన ఉంటే వారికి పింఛన్లు మంజూరు చేస్తా మని, గ్రామంలో 38 యూనిట్లకు గొర్రె పిల్లలు ఇచ్చామని, రానివారికి మంజూరు చేస్తామన్నారు. గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఆంజనేయ విగ్రహా ప్రతిష్ఠోత్సవాల్లో గ్రామంలో పండగ వాతావరణం నెలకొందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బాబు, యాదగిరి, సంభాపూర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ప్రతాప్



చిన్నశంకరంపేట(మెదక్): సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం చిన్నశంకరంపేట మండల అధ్యక్షుడిగా కమిటిన్ ప్రతాప్(సీఆర్‌పీ) ఎన్నికయ్యారు. సోమవారం చిన్నశంకరంపేట ఎంఆర్‌సీ కేంద్రంలో నిర్వహించిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమావేశంలో నూతన మండల కమిటీని ఎన్నాకున్నారు. ఉపాధ్య క్షుడిగా దేవరాజ్(పీటీఐ), సుమలత(కేజీబీవీ), ప్రధాన కార్యదర్శిగా అమృత(ఎంఐఎస్), కోశా ధికారిగా నాగరాజు(పీటీఐ), ప్రచార కార్యదర్శిగా దామోద ర్(డీ.ఈ.ఓ), సహాయ కార్యద ర్శిగా రత్న(ఐఈఆర్‌పీ) ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు నూతన అధ్యక్షుడి ప్రతాప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగు లను రెగ్యూలరైజ్ చేయాలని కోరారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు



ఎన్.ఆనంద్



పి.సుధీర్



రాఘవేందర్



రాంజ్యనాయక్

పెద్దశంకరంపేట(మెదక్): ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకొని మండల కేంద్రానికి చెం దిన నందయ్యగారి ఆనంద్, పడాల సుధీర్, రాఘ వేందర్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని మండల నోడల్ అధికారి నీలకంటి విజయ్‌కుమార్, జాక్టో నాయకులు, ఉపా ధ్యాయులు అభినందించారు.

అల్లాదుర్గం(మెదక్): మండలంలోని కాయిదంపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రాంజ్యనా యక్ ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికయ్యారు.

ఆలయాల్లో శ్రావణ సందడి



కొప్పోల్‌లో పూజలు చేస్తున్న భక్తులు

పెద్దశంకరంపేట(మెదక్): శ్రావణ సోమవారం పుర స్కరించుకొని మండల పరిధిలోని కొప్పోల్ ఉమాసంగమేశ్వర దేవాలయంతో పాటు గురుపాద గుట్ట శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆలయ కోనేటిలో పుణ్యస్నానాలు ఆచ రించి స్వామి వారికి అభిషేకం, అన్నపూజ, ఆకులపూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

మురికికాల్వను మూసేసినందుకు ఘర్షణ

నలుగురిపై దాడి

అల్లాదుర్గం(మెదక్): మురికి కాల్వను ఎదురిం టి వారు మూసేయడంతో ఇరువర్గాల వారు ఘర్షణ జరిగి నలుగురిపై మరో నలుగురు దాడి చేయడంతో కేసు నమోదు చేశామని ఎస్‌ఐ ప్రవీణ్‌రెడ్డి సోమవారం చెప్పారు. గడిపె ద్దాపూర్ గ్రామానికి చెందిన సూరన్నగారి మొగులయ్య తన ఇంట్లో నుంచి పైపుతో పం చాయతీ మురికి కాల్వలోకి నీరు పోయేలా కాల్వ చేశాడు. ఎదురింటికి చెందిన చిందుగర్ల మొగులయ్య ఆ కాల్వను మూసేశాడు. ఈ విషయం ప్రశ్నించడంతో మొగులయ్య, శివయ్య, మహిపాల్ , సాయిలుపై పాపయ్య, యాదయ్య, మొగులయ్య, కుమార్‌లు కలిసి కట్టెలతో దాడి చేసినట్లు ఎస్‌ఐ చెప్పారు. మొగులయ్య ఫిర్యాదు చేయగా, నలుగురిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

రామాయంపేట డిగ్రీ కళాశాలలో ప్రారంభమైన అడ్మిషన్లు

రామాయంపేట(మెదక్): ఇతర డిగ్రీ కళాశా లల్లో అడ్మిషన్ తీసుకున్నవారు స్లైడింగ్ ద్వారా రామాయంపేట డిగ్రీ కళాశాలకు మార్చుకో వచ్చని కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ గణపతి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. రామాయంపేటకు నూతనంగా మంజూరైన డిగ్రీ కళాశాలలో త్వరలో తరగతులు ప్రారంభమవుతాయ న్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న జూనియర్ కళాశాల ప్రాంగణంలోనే డిగ్రీ కళాశాల కొనసా గుతుందని, ఇంతవరకు అడ్మిషన్లు పొం దనివారు దోస్త్ పథకం ద్వారా అడ్మిషన్లు తీసు కోవాలని, ప్రస్తుతానికి బీఏ, బీకాం, బీఎస్‌సీ (బీజెడ్సీ), బీఎస్‌సీ(ఎంపీసీ) కోర్సుల్లో చేర వచ్చని సూచించారు. వివరాల కోసం 90590 58286 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

'దోస్త్'లో ఆన్‌లైన్ అడ్మిషన్లకు అవకాశం

కౌడిపల్లి(నర్సాపూర్): ఎన్నో ఏళ్ల కళఎట్టకేలకు నెరవేరింది. కౌడిపల్లికి డిగ్రీ కళాశాల మంజూరు కావడంతో ఇంటర్‌తోనే ఆగిన చదువులు ఇక డిగ్రీ వరకు వెళ్లనున్నాయి. దీంతో విద్యార్థులు, గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల కేం ద్రంలోని మారుమూల గ్రామాలు, తండాల్లోని విద్యార్థులు దూరభారంతో ఇతర ప్రాంతాలకు వెళ్ల లేక ఇంటర్‌తోనే ఆపేశారు. డిగ్రీ కాలేజీ కౌడిపల్లికి మంజూరు కావడంతో ఉన్నత విద్య చదవాలను కునే వారికి వరంగా మరనుంది. కౌడిపల్లి డిగ్రీ కళా శాలలో ఈనెల ఏడాది నాలుగు గ్రూపులు మం జూరు అయినట్లు నర్సాపూర్ డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్, కౌడిపల్లి ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. దామోదర్ తెలిపారు. 2023 – 24 సంవత్సరంలో బీఏ, బీకం, బీఎస్సీ మ్యాస్, బీఎస్సీ బీజెడ్సీ కోర్సులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో కొనసాగే కౌడి పల్లి డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం విద్యార్థులు దోస్త్‌లో ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు.

అంకితభావంతో చేసిన సేవలకు గుర్తింపు



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది

నర్సాపూర్ రూరల్: అంకితభావంతో చేసిన సేవ లకు గుర్తింపు లభిస్తుందని మండలంలోని కాగజ్ మద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీశైలం అన్నారు. కాగజ్ మద్దూరు పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఎ.శ్రీనివాస్‌ను గురు పూజోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం శ్రీశైలం అధ్యక్షత అభినందన సభ నిర్వ హించారు. పిల్లల ప్రగతిని ఆకాంక్షించే ఉపాధ్యా యులను సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుం దని సీనియర్ ఉపాధ్యాయుడు డా.ఆర్.సూర్యప్ర కాశ్‌రావు అన్నారు. మౌలిక వసతుల కల్పనకు తన వంతు సాయం చేశానని పురస్కార గ్రహీత ఎ.శ్రీనివాస్ చెప్పారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు యూసుఫ్ షరీఫ్, సురేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 3 కోట్ల ఇల్లు ఎలా వచ్చిందో చెప్పాలి?

చిన్నశంకరంపేట సర్పంచ్ రాజిరెడ్డి



మాట్లాడుతున్న సర్పంచ్ రాజిరెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): బీఆర్‌ఎస్ మండలాధ్య క్షుడు పట్లోరి రాజు బోలారంలో రూ. మూడు కోట్ల విలువ చేసే ఇల్లు ఎలా వచ్చిందో చర్చకు రావాలని చిన్నశంకరంపేట సర్పంచ్ రాజిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్పంచ్ నుంచి జెడ్పీటీసీగా ఎన్నికై న మీరు అక్రమాలకు పాల్పడకుండానే ఆస్తులు పం పాదించారా అని ప్రశ్నించారు. నా ఆస్తులపై.. మీ ఆస్తులపై చర్యకు సిద్ధమన్నారు. వచ్చే ఎన్నికల్లో మెదక్ నుంచి మైనంపల్లి రోహిత్‌ను గెలిపించుంటా మన్నారు. ఆయన వెంట ఉపసర్పంచ్ జీవన్, బీఆ ర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు రమేశ్‌గౌడ్ ఉన్నారు.

కారు ప్రమాదంలో ఏపీడీకి గాయాలు



చెట్టును ఢీ కొనడంతో ధ్వంసమైన కారు ముందు భాగం

కౌడిపల్లి (నర్సాపూర్): కారు అదుపుతప్పి చెట్టుకు ఢీ కొనడంతో డీఆర్‌డీఏ ఏపీడీ బీమయ్యకు గాయాలయ్యాయి. ఈ సంఘటన కౌడిపల్లి బట్ట మ్మదేవి ఆలయం అటవీ ప్రాంతంలోని 765డీ జాతీయ రహదారిపై సోమవారం జరిగింది. ఏపీడీ బీమయ్య తన కారులో నర్సాపూర్ వైపు నుంచి మెదక్‌కు వస్తున్నారు. కౌడిపల్లి బట్టమ్మదేవి ఆలయం సమీపంలో కారు అదుపు తప్పడంతో పక్కన ఉన్న చెట్టును ఢీకొంది. దీంతో కాలికి గాయం కాగా వెంటనే మెదక్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కి తరలించారు. ఈ విషయమై ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లండి



మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్‌గౌడ్‌కు వినతిపత్రం అందిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

తూప్రాన్: మున్సిపాలిటీలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల భద్రత, ఉద్యోగ క్రమబద్ధీకరణ చేయాలని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘవేంద ర్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్‌కు తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకె ళ్లాలని విన్నవించినట్లు ఉద్యోగులు తెలిపారు. వీరిలో జ్యోత్స్న, ప్రవీణ్, వినోద్, మహేశ్, తదిత రులు పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే



చిత్తడిగా మారిన శివ్వంపేట దారి

శివ్వంపేట(నర్సాపూర్): వ్యవసాయ పొలాలకు వెళ్లే ప్రధాన రోడ్డు చినుకు పడితే చిత్తడిగా మారుతుం ది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. మండల కేంద్రంన శివ్వంపేటలోని బురద బాట కొద్దిపాటి వర్షానికి చిత్తడిగా ఉంది. ఈ బాట నుంచే రైతులు పొలాలకు, అటవికి వెళ్తుంటారు. బాట చిత్తడిగా ఉండడంతో కాలినడకన వెళ్లలేని పరిస్థితి నెలకొంది. బురదబాటను సీసీ రోడ్డుగా వేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.